# 1

# శుభాభివందనములు

## కొలొస్సయులకు 1:1, 2

### పౌలు మరియు తిమోతి తెలియజేయు శుభాభివందనములు (1:1)

**[1]దేవుని చిత్తము వలన క్రీస్తు యేసు అపొస్తలుడైన పౌలును, సహోదరుడైన తిమోతియును.**

**"పౌలు, ..." (1:1)**

అపొస్తలత్వ అధికారముతో కూడిన గ్రంథకర్తగా **పౌలు** తనను తాను గుర్తించుకొనుట ద్వారా తన పత్రికను కొలొస్సయులకు పరిచయము చేయుచున్నాడు. తిమోతి క్రీస్తునందు ఆయన సహచరుడును మరియు సహోదరుడునై యున్నాడని అతని గూర్చి ప్రస్తావించాడు. ఆ తరువాత, క్రీస్తు నందు కొలొస్సయిలో నున్న సహోదరులను సంబోధించుచు దేవుడు వారిని దీవించవలెనని ఆకాంక్షించుచున్నాడు.

పౌలు రచించిన పదమూడు పత్రికలలో కూడ ఆయన పేరు ప్రారంభంలోనే దర్శనమిచ్చును. "పౌలు," అని మొదటి పంక్తిలోనే పేర్కొంటూ, ఆయన కాలమందు వాడుకలో నుండిన అభివందన పలుకులు పలుకుచున్నాడు. ఆయన సాధారణంగా తన పేరును చేర్చుచు, కొన్ని పర్యాయములు ఆయనతో కూడ ఉన్న వారి పేరు లేదా పేర్లను కూడ పేర్కొంటూ, ఆ తరువాత గ్రహీతలెవరో తెలియజెప్పుచు, వారికి తన అభివందనములు తెలియజేయుచున్నాడు.

అపొస్తలుల కార్యములు గ్రంథము ఈ అపొస్తలునికున్న రెండు పేర్లను సూచించుచున్నది, "సౌలు" మరియు "పౌలు" (అపొస్తలుల కార్యములు 13:9). ఆయన యూదుల మధ్య ఉండినప్పుడు, "సౌలు" (*sha'ul*, అనగా, "దేవునిచే అడుగుబడినవాడు" అని అర్థము) అను తన హెబ్రీ నామధేయముతో సంబోధింపబడినట్లు స్పష్టమగుచున్నది. దీనికి *Saulos* అనునది సమానార్థమునిచ్చు గ్రీకు పదమై యున్నది. పౌలు అన్యజనులకు ప్రబోధించుట ప్రారంభించినప్పుడు, లూకా ఆయన యొక్క గ్రీకు నామమును – *Paulos,* లేక పౌలు, అనగా "బుల్లి" లేక "చిట్టి" అని అర్థము. ఆయన రచించిన పత్రికలలో, ఆయన తనను తాను "పౌలు" అని ప్రస్తావిస్తాడు (ఉదా॥ రోమీయులకు 1:1; 1 కొరింథీయులకు 1:1). పేతురు ఆయనను "పౌలు" అని 2 పేతురు 3:15లో సూచించాడు అపొస్తలుల కార్యములు మరియు ఆయన రచించిన పత్రికలకు వెలుపల క్రొత్త నిబంధనలో పౌలు పేరు పేర్కొనబడినది ఇదొక్క సారే.

ఆయన దమస్కు పట్టణమునకు వెళ్లుచుండిన మార్గములో రుచిచూచిన తన అనుభవమును పున:స్మరణకు తెచ్చుకొని వివరించుచూ (అపొస్తలుల కార్యములు 22:7; 26:14), "సౌలా,

సౌలా ...” అని యేసు ఆయనను పిలిచిన విధానమును పౌలు పున:రుక్తము చేసాడు. ఆయితే “సౌలు” అను పేరును ఆయన తన పత్రికలలో ఎన్నడునూ ఉపయోగించలేదు - బహుశా, అవి అన్యజనులకు లేదా, తిమోతి, తీతు, మరియు ఫిలేమోను వంటి అన్యజనుల నేపథ్యముగల వారికి వ్యక్తిగతముగా వ్రాయబడినందువలననే అయియుండవచ్చును.

ఆయన క్రీస్తునంగీకరించినప్పుడు “సౌలు” అని పిలువబడిన ఆయన పేరు “పౌలు”గా మార్చబడినదని కొందరు ఉద్ఘాటించి చెప్పుదురు. ఇది వాస్తవమైయుండదు. పౌలు ప్రభువునంగీకరించిన తరువాత యించుమించు పంద్రెండు సంవత్సరముల వరకు కూడ లూకా ఆయనను “సౌలు”గానే సంబోధించుచున్నాడు (అపొస్తలుల కార్యములు 7:58; 8:1-3; 9:1-22; 11:25-30; 13:1, 2). ఆయన తన మొదటి మిషనెరీ ప్రయాణము చేయుచుండిన కుప్ర ద్వీపములోని పాపు అను ఊరిలో ఎలుమను (గారడీవానిని) ఎదుర్కొన్న నివేదికలో ఆయన పేరు “పౌలు”గా మొదటిసారి పేర్కొనబడినది. “పౌలు అనబడిన సౌలు” అని లూకా వ్రాసాడు (అపొస్తలుల కార్యములు 13:9). ఆయన పేరు “సౌలు” నుండి “పౌలు”గా మార్చబడినదని లూకా వ్రాయలేదు. “ఈ అపొస్తలుడు బహుశా, బాల్యము నుండియే, “*Saul* (*Saoul, Saulos*) మరియు *పౌలు*”[1] అను రెండు పేర్లతో పిలువబడి యుండవచ్చును. ఇదొక అసాధారణమైన విషయమేమీ కాదు, ఏలయనగా హెబ్రీ మరియు గ్రీకు పేర్లు పెట్టబడుట ఒక సామాన్యమైన సంగతై యుండినది.

మిగిలిన ఏ ఇతర అపొస్తలుని కంటెను పౌలు గూర్చియే - అపొస్తలుల కార్యముల గ్రంథము (అధ్యాయం. 13-28), నుండి మాత్రమే కాదు కానీ ఆయన రచించిన పత్రికల నుండి మనకు ఎక్కువగా తెలియుచున్నది. దమస్కు పట్టణములో ప్రభవునంగీకరించిన తరువాత, వెంటనే ఆయన దమస్కులోను యెరూషలేములోను క్రీస్తును ప్రకటించాడు (అపొస్తలుల కార్యములు 9:19-22, 26-28). యూదులు ఆయనను హతమార్చుదురని బెదిరించినందు వలన, ఆయన తార్సు పట్టణమునకు పంపబడెను (అపొస్తలుల కార్యములు 9:29, 30). బర్నబా ఆయనను తార్సు నుండి అంతియొకయకు తీసికొనివచ్చునంత వరకు కూడా ఆయన ఎక్కడ ఉండెనో, ఏమి చేయుచుండెనో దాదాపుగా ఎవరికిని ఎరుక కాలేదు (అపొస్తలుల కార్యములు 11:22-26; గలతీయులకు 1:22 చూడుము). ఆ తరువాత, ఆయన మూడు మిషనెరీ ప్రయాణములు చేసాడు (అపొస్తలుల కార్యములు 13:1-21:15).

ఆయన యొక్క మూడవ మిషనెరీ ప్రయాణము ముగింపులో, పౌలు యెరూషలేములో పట్టబడి నిర్బంధింపబడెను. యూదులు ఆయనను చంపగలుగు తరుణము కొరకు వెదకుచుండిరి, కానీ రోమా పటాలపు పైఅధికారి ఆయనను తప్పించి కాపాడాడు (అపొస్తలుల కార్యములు 21:26-39). అక్కడ నుండి ఆయన కైసరయకు స్థానచలనం గావింపబడి ఫేలిక్సు, ఆ తరువాత ఫేస్తు మరియు అగ్రిప్ప చేత తీర్పు తీర్చబడెను (అపొస్తలుల కార్యములు 23-27 అధ్యాయం.) ఒక రోమా దేశ పౌరుడుగా, ఆయన రోమా పట్టణంలో కైసరు చేత తీర్పు తీర్చబడవలెనని విన్నవించుకొన్నాడు, అక్కడ ఆయన తన సొంత అద్దె ఇంటిలో రెండు సం॥లు నివసించుచు, సువార్త ప్రకటించాడు (అపొస్తలుల కార్యములు 28:30).

ఆయన జీవితములో అటుతరువాత సంభవించిన సంఘటనలు ఆయన తిమోతికి మరియు తీతుకు రచించిన పత్రికల సహాయంతోను, అంతగా దైవప్రేరేపితం కాని సాంప్రదాయము నుండియు మనము తెలుసుకొనవచ్చును:

> పౌలు క్రీ.శ. 63లో విడుదల చేయబడుటకు ఎక్కువ అవకాశములున్నవి మరియు ఆ తరువాత ఆయన నీరో చక్రవర్తి చేత (క్రీ.శ. 67) పునఃనిర్బంధింపబడిన తరువాత మరణించక మునుపు స్పెయిను మరియు గ్రీసు, టర్కీ దేశములకు మధ్య నుండిన ప్రాంతమును సందర్శించి యుండును. *1 క్లెమెంతు* (5.5-7; ?క్రీ.శ.95), మురటోరీ విద్వాంసుని ప్రామాణిక గ్రంథం (క్రీ.శ. 170), మరియు (వెర్‌సెల్లి) *పేతురు కార్యముల గ్రంథము* (1.3; క్రీ.శ. 200) అను అప్రమాణిక గ్రంథం ఆయన స్పెయిన్ దేశమునకు ప్రయాణం చేసాడని తెలియజెప్పుచున్నవి; ఆయన ప్రాచ్యప్రాంతములలో పరిచర్య చేసాడని (అపొస్తలుల కార్యముల తరువాత పరిచర్య) కాపరత్వ పత్రికలు చెప్పుచున్నవి.[2]

బహుశా, తీర్పు తీర్చబడి విడుదల చేయబడిన తరువాత, ఆయన స్పెయిన్ దేశములో నిర్వర్తింపవలసి యుండిన కార్యభారము నిమిత్తము (రోమీయులకు 15:24) మాసిదోనియా గుండా పయనించుచు తిమోతిని ఎఫెస్సు నందు విడిచిపెట్టి యుండవచ్చును (1 తిమోతి 1:3). ఈ ప్రయాణంలో, ఆయన క్రేతు గుండా వెళ్లుచు అచ్చటి పనులను పూర్తి చేయవలెనని అచ్చట తీతును వదిలిపెట్టాడు (తీతు 1:5). ఆ తరువాత నికొపొలిలో శీతాకాలము గడుపవలెనని ప్రణాళిక వేసికొన్నాడు (తీతు 3:12).[3] స్పెయిన్ దేశము నుండి తిరిగి వచ్చుచుండినప్పుడు, ఆయన బహుశా మరొక పర్యాయము రోమా పట్టణంలోని చెరసాలలో వేయబడి యుండవచ్చును (2 తిమోతి 1:16, 17; 2:9).[4] రెండవ తీర్పునకు మొదటిసారి హాజరైన తరువాత, ఆయన నేరస్థుడని నిరూపింపబడకపోయినప్పటికిని నిర్బంధములో ఉంచబడి యుండవచ్చును (2 తిమోతి 4:16-18). ఏదిఏమైనా, ఆయన విడుదల చేయబడునను ఆశలు లేకుండినవి; గనుక ఆయన అంతము సమీపించినదని ఆయన భావించాడు (2 తిమోతి 4:6-8). ప్రాచీన పట్టణమైన రోమా దేశమునుండి ఆసియా దేశమునకు వెళ్లు రహదారిలో పౌలు శిరచ్ఛేదనము చేయబడినాడని సాంప్రదాయము చెప్పుచున్నది. రోమా దేశ పౌరుడుగా ఉరితీయబడి యున్నట్లయితే, పేతురును సిలువవేయుట ద్వారా ఆయన ప్రాణము తీయబడినదని సాంప్రదాయము చెప్పుచున్నట్లుగా, పౌలు సిలువవేయబడి యుండడు. కానీ ఒక ఖడ్గము చేత శిరచ్ఛేదనము చేయబడి యుండును.

పౌలు రచించిన పదమూడు పత్రికల ప్రభావము హెచ్చుగా అంచనా వేయబడ జాలదు. ఇవి ఆది సంఘము చేత చదువబడుట మాత్రమే కాదు, కానీ తదుపరి సమస్త తరముల చేత కూడ విశ్లేషణాత్మకముగా అధ్యయనము చేయబడినవి. ఈ పత్రికలలో కొన్ని అత్యంత గొప్పవైన క్రైస్తవ ఆలోచనలు మరియు సిద్ధాంతముల మూలాధారములు ముఖ్యాంశములై యుంటున్నవి. బహుశా ఆయన చేసిన మిషనెరీ ప్రయాణముల కంటే, చెరసాల పత్రికలు అని పిలువబడు ఉత్తరములే క్రైస్తవత్వమును ఎక్కువ ప్రభావితము చేసియుండును.

### "... అపొస్తలుడైన" (1:1)

**"అపొస్తలుడైన"** అను పదజాలమును చేర్చుట ముప్విధములుగా ప్రయోజనకరమైన యుండును: గుర్తింపు ఏలయనగా పౌలు ఒక సామాన్య నామమై యుండినది; నిరూపణ ఒక అపొస్తలుడుగా ఆయన కలిగియుండిన అధికారము నిజమని నిరూపింపబడుచున్నది; వ్యక్తిగతమైన ప్రసక్తి ఏలయనగా కొలొస్సయులు ఆయన గూర్చి ఎరిగియుండిరి. ఆయన రచించిన పత్రికలు ఒక అపొస్తలుని చేత వ్రాయబడినవంటే, అవి ఇతర లేఖనములు

కలిగియున్న అదే అధికారమును (2 పేతురు 3:15బి, 16) అనగా, యేసు అధికారమును కలిగియున్నవని అర్థము (1 కొరింథీయులకు 14:37), కొలొస్సయులకు వ్రాయబడిన పత్రికలోని ప్రతి మాట దేవుని దివ్యవార్తయై యున్నది. పౌలు ఆయనను పంపినవాని అధికారము మరియు శక్తి వరములుగా అనుగ్రహింపబడినవాడై యుండెను. ఆయన తన రచనలలో కేవలము తన వ్యక్తిగత అనుభవములను వ్యక్తము చేయలేదు; కానీ ఆయన అధికారపూర్వకంగా, ఆయనకు అనుగ్రహింపబడిన ప్రేరేపణ ప్రకారము, ఆయనకు ప్రత్యక్షముగా బయలుపర్చబడిన యేసు సందేశమును రచించుచుండెను (1 కొరింథీయులకు 14:37; గలతీయులకు 1:11, 12). ఈ పత్రికను కొలొస్సయులు క్రీస్తు వారికి వ్రాసిపంపిన సందేశముగా అంగీకరింపవలసి యుండెను.

ఈ పత్రికలో పౌలు తనను తాను అపొస్తలుడు అని పిలుచుకొనుచున్నాడు, కానీ ఆయన అపొస్తలుడై యున్నట్లు తన పత్రికలన్నిటిలోను పేర్కొనలేదు.

> … ఆయన తన అధికారమును ధ్రువీకరింపవలసిన అవసరమై యుండిన ఆ యా సందర్భములలో ఆయా సంఘములకు వ్రాసినప్పుడు పౌలు తన అపొస్తలిక నియామకమును ధ్రువీకరించుచు, ఫిలిప్పీయులకు మరియు థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రికలలో ఆయన ఆ విషయాన్నే పేర్కొనుటలేదు, ఏలయనగా వారు ఆప్యాయత గల స్నేహము మరియు రాచభక్తి యను బంధము చేత ఆయనతో ముడిపడి యుండిరని స్పష్టమగుచున్నది. అదేవిధంగా, ఆయన వ్యక్తిగతముగా ఫిలేమోనుకు రచించిన పత్రికలో, ఒక సహాయము చేయవలెనని అడుగుచుండిన సందర్భములో ఆయన తన అధికారపూర్వక హక్కును ఉపయోగించుకొనలేదు. దీనికి తారతమ్యముగా, ఆయన అధికారము సవాలు చేయబడిన గలతీయులో నున్న సంఘములకు వ్రాయబడిన పత్రిక, ఆయన యొక్క అపొస్తలత్వ హోదాను గూర్చి బలమైన ధృవీకరణము కలిగియున్నది.[5]

గలతీయులకు వ్రాసిన పత్రికలో (గలతీయులకు 1:1), ఆయనకు తన అపొస్తలత్వము మానవులిచ్చినది కాదు గాని, అది దేవుని చేత అనుగ్రహింపబడినదని పౌలు ఉద్ఘాటించి చెప్పాడు. బాహ్య రూపంలో, పౌలు తన అపొస్తలత్వమును కొరింథీయులకు వ్రాసిన పత్రికలో ప్రతిరక్షించుకొనుచున్నట్లు అగుపించును ఏలయనగా వారు ఆయన అపొస్తలత్వమును ప్రశ్నించారు (1 కొరింథీయులకు 9:1, 2; 15:9, 10; 2 కొరింథీయులకు 11:5; 12:11, 12). ఆయన పండ్రెండు మంది శిష్యులలో ఒకడు కాకపొయినప్పటికిని, ఇతర అపొస్తలులందరితో సమానుడై యుండి సమాన అధికారము కలిగి యుండెను.

"అపొస్తలుడు" అనుపదము అపొస్తలోస్ (*apostolos*) (అక్షరాలా, "పంపబడినవాడు"). అను గ్రీకు పదమునకు ప్రతిలేఖనమైయున్నది. క్రొత్త నిబంధనలో, అది నియామకము చేయబడినవాడు – ఆయనను పంపినవాని పేరిట, పంపిన వాని పక్షముగా, పంపినవాడను గ్రహించిన అధికారముతో, ఒక రాయబారిగా నియమింపబడినవాడు – అను అర్థమును సంతరించుకొన్నది. యేసు క్రీస్తు యొక్క అపొస్తలులు ఆయనకు ప్రతినిధులై యుండిరి, వారు తమంతట తాము గాక, ఆయన ఆజ్ఞలను ఉపదేశించుటకు ఆయన చేత పంపబడినవారుగా, ప్రాతినిధ్యం వహించారు (మత్తయి 28:20).

సామాన్యము, "అపొస్తలులు" అను పదము పండ్రెండు మంది శిష్యులకు, అనేకలైన

ఆయన శిష్యులలో యేసు ఏర్పరచుకొనిన చిన్న గుంపుకు, అన్వయింపబడినది (లూకా 6:13). వీరు ఆయన యొక్క ప్రత్యేక ప్రతినిధులుగా, ఆయన చేత అధికారపూర్వకముగా నియామకము చేయబడినవారై యుండిరి. ఆయన అధికారము ఆధారంగా, వారు ఇతరుల యెదుట ఆయన ప్రతినిధులుగా నిలువబడచు ఆయన కార్యములను విస్తరింపజేయవలెనని యేసు వారిని పంపెను (మత్తయి 10:1–5; 28:18–20). గనుక వారిని ఆహ్వానపూర్వకంగా చేర్చుకొన్నావారు యేసును అంగీకరించారు (మత్తయు 10:40).

ఇస్కరియోతు యూదా యేసును విశ్వాసఘాతకంగా అప్పగించి తనను తాను చంపుకొనిన పిదప, అతని స్థానంలో మత్తీయ ఏర్పరచుకొనబడెను; ఆ విధంగా ఈయన పండ్రెండు మందిలో ఒకడయ్యాడు (అపొస్తలుల కార్యములు 1:16–26). పౌలు, అన్యజనులకు అపొస్తలుడైనవాడు (రోమీయులకు 11:13), ఈ పండ్రెండు మంది శిష్యులలో ఒకడు కాడు. ఆయన అటుతరువాత, "... అకాలమందు పుట్టినవానిగా ఏర్పరచుకొనబడెను" (1 కొరింథీయులకు 15:8).

పౌలు పండ్రెండు మంది శిష్యులలో ఒకడు కానప్పటికిని, యేసు ప్రతినిధిగా వారికుండిన అదే అధికారమును కలిగియుండెను. అపొస్తలులు, క్రొత్త నిబంధన ప్రవక్తలతో పాటు, సంఘమునకు వేయబడిన పునాదియై యుండిరి (ఎఫెసీయులకు 2:20). వారు పరిశుద్ధాత్మ సహాయముతో యేసు యొద్ద నుండి బయల్పాటును పొందుకొన్నారు గనుక (యోహాను 14:26; 16:13; ఎఫెసీయులకు 3:5), వారు యేసు బోధలకు సంబంధించిన తుది తీర్మాన పలుకులుగలవారై యున్నారని అంగీకరింపబడవలసి యుండిరి (2 పేతురు 3:2). ఆది సంఘము "అపొస్తలుల బోధయందు" కొనసాగినది (అపొస్తలుల కార్యములు 2:42) ఏలయనగా అది అపొస్తలుల అధికారమును గౌరవించినది.

"అపొస్తలుడు" అను పదము యేసు క్రీస్తు యొక్క పండ్రెండు మంది శిష్యులు హోదా లేని వారికి కూడ వర్తింపబడినవాడైయున్న ఏ సందేశకుడైనా - ఉదా॥ అంతియొకయ నుండి పంపబడినవాడు, బర్నబా (అపొస్తలుల కార్యములు 13:2–4) - "అపొస్తలుడు" అని పిలువబడవచ్చును (అపొస్తలుల కార్యములు 14:4, 14; 2 కొరింథీయులకు 8:23; ఫిలిప్పీయులకు 2:25 చూడుము). బర్నబా అంతియొకయ సంఘమునకు చెందిన ఒక అపొస్తలుడై యుండెను, కానీ పండ్రెండు మంది ప్రత్యేక అపొస్తలులలో ఒకడు కాదు. ఇది విదితముగా నున్నది, ఏలయనగా యెరూషలేములో ఆయన ఇతరుల నుండి భిన్నమైనవాడుగా గుర్తింపబడెను (అపొస్తలుల కార్యములు 9:27).

క్రైస్తవులను హింసింపవలెనను ఉద్దేశముతో పౌలు దమస్కు పట్టణమునకు ప్రయాణమై వెళ్లుచుండినప్పుడు, యేసు ఆయనకు ప్రత్యక్షమయ్యాడు. మరియు యేసు ఈ హేతువును తెలియజెప్పాడు: "నీవు నన్ను చూచియున్న సంగతిని గూర్చియు, నేను నీకు కనబడబోవు సంగతిని గూర్చియు, నిన్ను పరిచారకునిగాను సాక్షినిగాను నియమించుటకై, కనబడియున్నాను" (అపొస్తలుల కార్యములు 26:16–18). ఒకడు యేసు అపొస్తలుడై యుండుటకు ముందుగా కావలసిన ఒక విషయమును ఈ ప్రత్యక్షత నెరవేర్చినది (1 కొరింథీయులకు 9:1, 2; 15:8): పునరుత్థానుడైన ప్రభువును చూచుట (అపొస్తలుల కార్యములు 1:21, 22; 2:32; 10:40, 41). ఆయన అపొస్తలుడై యుండుటకు మానవుల వలన గాక, యేసు చేత వ్యక్తిగతముగా ఏర్పరచుకొనబడి, దేవుని చేత నియమింపబడుట ద్వారా, ఒకడు అపొస్తలుడై యుండుటకు

కావలసియుండిన ఇతర విషయములను పౌలు నెరవేర్చాడు (2 కొరింథీయులకు 1:1; గలతీయులకు 1:1; ఎఫెసీయులకు 1:1; 2 తిమోతి 1:1).

పౌలు యొక్క అపొస్తలత్వము ఆయన చేసిన సూచక క్రియలు, అద్భుతములు, మరియు మహత్కార్యములు ద్వారా రూఢిపర్చబడినది (2 కొరింథీయులకు 12:12; రోమీయులకు 15:18, 19 కూడ చూడుము). కొరింథీ సంఘము ఆశ్చర్యజనకమైన వరములు పొందుకొన్నదను వాస్తవము పౌలు ఒక అపొస్తలుడై యున్నాడనుటకు నిదర్శనమై యుండినది (1 కొరింథీయులకు 12:8–11). కొరింథీ సంఘము కలిగియుండినట్లుగా, ఆత్మ వరములు, అపొస్తలుల హస్తముల ద్వారా అందజేయబడినవి (అపొస్తలుల కార్యములు 8:17, 18; 19:6).

దమస్కు మార్గములో యేసు పౌలుకు ప్రత్యక్షమైనప్పుడు, పౌలు ఏమి చేయవలెనో చెప్పబడుటకు పట్టణములోనికి వెళ్లవలెనని ఆయన పౌలుకు తెలియజెప్పాడు (అపొస్తలుల కార్యములు 9:6). అననీయ, యేసు చేత పంపబడి, "నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది, నీ పాపములను కడిగివేసికొనుము" అని పౌలుతో చెప్పాడు (అపొస్తలుల కార్యములు 22:16). పౌలు బాప్తిస్మము పొందునంత వరకు కూడ ఆయన చేసిన పాపములు కడిగివేయబడలేదు. అటుతరువాత, ఆయన మిగిలిన అపొస్తలులందరి కంటే ఎక్కువగా ప్రయాసపడినాడు (1 కొరింథీయులకు 15:10).

### "క్రీస్తు యేసు యొక్క" (1:1)

ఆయన **యేసు క్రీస్తు** యొక్క అపొస్తలుడై యుండెనని పౌలు రచించాడు. "యేసు" అను నామము గ్రీకు *Iēsous* అను పదము నుండి తీసికొనబడినది. ఇది హెబ్రీ భాషలోని *Y*$^e$ *hoshuá*కు సమానార్థమునిచ్చు పదమై యున్నది. పాత నిబంధనలో "యెహోషువ" ("Joshua") అని అనువదింపబడిన *Yeh* మరియు *oshua* అను ఈ మేళనమునకు (నిర్గమకాండము 17:9), "దేవుడు రక్షణయై యున్నాడు" లేదా "దేవుడు రక్షించును" అని అర్థము. హెబ్రీ భాషలోని *Yah* లేక *Yeh* అనునవి, ఇశ్రాయేలీయులకు తెలుయబడిన దేవుని పేరు, "Yahweh" యొక్క లఘు (సంక్షిప్త) రూపమై యున్నవి. *Yasha'* అను హెబ్రీ పదమును "రక్షించును" అని అర్థము. "ఆయన తన ప్రజలను వారి పాపముల నుండి రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు" అని యేసు గూర్చి దూత యోసేపుతో చెప్పాడు (మత్తయి 1:21). ఆయనను "యేసు" లేక "దేవుడు రక్షించును" అని పిలుచుట సముచితము. అపొస్తలుల కార్యములు 4:12లో, "మరి ఎవని వలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" అని పేతురు చెప్పుచున్నాడు.

"క్రీస్తు" (*Christos*) అను బిరుదునకు, దీనికి సమానార్థమునిచ్చు *mashiach* ("మెస్సీయ") అను హెబ్రీ పదమునకు వలెనే, "అభిషిక్తుడు" అని అర్థము. "క్రీస్తు" మరియు "మెస్సీయ" అనునవి బిరుదులై యున్నవి, అవి నామధేయములు కావు. పాత నిబంధనలో, ప్రజలు యాజకులుగాను (నిర్గమకాండము 28:41), రాజులుగాను (1 సమూయేలు 15:1), మరియు ప్రవక్తలుగాను (1 రాజులు 19:16) అభిషేకింపబడిరి. యేసు ఈ ప్రతివిధ హోదాలు కలిగియున్నాడు (మత్తయి 13:57; యోహాను 18:37; హెబ్రీయులకు 3:1).

ఆయన ఈ అధికార పదవుల నిమిత్తము దేవుని చేత అభిషేకింపబడినవాడై యున్నాడు (లూకా 4:18).

యేసు పరిపాలన మరియు యాజకత్వము పరలోకము నుండి అనుగ్రహింపబడినవై యున్నవి, అవి ఇహమందు ఇయ్యబడినవి కావు: "ధర్మశాస్త్ర ప్రకారము అర్పణము అర్పించువారున్నారు, గనుక ఈయన భూమి మీద ఉన్న యెడల యాజకుడై యుండడు" (హెబ్రీయులకు 8:4). యేసు పరలోకమందు దేవుని సింహాసనమునకు కుడి పార్శ్వమున యాజకుడై యున్నాడు (హెబ్రీయులకు 8:1), ఇప్పుడు ఆయన సమస్తమును పరిపాలించుచున్నాడు (ఎఫెసీయులకు 1:20–22; 1 పేతురు 3:22). "... అతడు ఘనత వహించుకొని సింహాసనాసీనుడై యేలును. సింహాసనాసీనుడై, అతడు యాజకత్వము చేయగా, ఆ యిద్దరికి సమాధానకరమైన యోచనలు కలుగును" అని జెకర్యా గ్రంథస్థం చేసాడు (జెకర్యా 6:13). ఆయన ఆరోహణుడై దేవుని కుడి పార్శ్వమునకు వెళ్లిన పిదప పొందుకొనిన, తన పరిపాలనను మరియు యాజకుడుగా తన అధికార హోదాను ఆయన తిరిగి వచ్చు పర్యంతము, యేసు కొనసాగించును. అప్పుడు ఆయన తన పరిపాలనను చాలించును (1 కొరింథీయులకు 15:22–28). ఆయనకు ఇహలోక పరిపాలన, లేక యాజకత్వముండదు.

"యేసు క్రీస్తు" అను నామము మరియు బిరుదు పౌలు రచనలలో 79 పర్యాయములు గోచరమగుచుండును. "క్రీస్తు యేసు" అని తిరగవేయబడిన క్రమము, 90సార్లు ఉపయోగింపబడినది. మొదటిది, రక్షకుడైన క్రీస్తుగా, ఆయన యొక్క గుర్తింపును నొక్కివక్కాణించుచున్నది. రెండవది, క్రీస్తు అయి యున్న రక్షకుడుగా ఆయన యొక్క అధికార హుదాను ఉద్ఘాటించుచున్నది. బహుశా, క్రమములో గల భేదమును అధికంగా నొక్కిచెప్పనవసరములేదు.

**"దేవుని చిత్తము వలన" (1:1)**

"దేవుని చిత్తము వలన" అను మాటలు పౌలు రచించుట ద్వారా ఆయన అపొస్తలుడై యుండుటకు ఆయనను దేవుడు ఏర్పరచుకొన్నాడని రూఢిపర్చుచున్నాడు. ఆయన స్వయంనియమితమైన అపొస్తలుడు కాదు సరికదా, అపొస్తలుడై యుండుటకు ఆయన మానవుల చేతనైనను అభిషేకింపబడలేదు. ఇది ప్రాముఖ్యమైన విషయమై యున్నది ఏలయనగా, అబద్ధ అపొస్తలులు, స్వయంనియమిత అపొస్తలులు వంచించుటలో చురుకైనవారై యుండిరి (2 కొరింథీయులకు 11:13). పౌలు ఒక యథార్థవంతుడైన అపొస్తలుడు, యేసు ప్రత్యక్షత ద్వారా ఆయనకు ఈ బాధ్యత అప్పగింపబడినది. ఆయన దేవుని కృప వలననే అపొస్తలుడై యుండెను, అంతే గాని వ్యక్తిగత యోగ్యత లేక, మానవ ఏర్పాటునుబట్టి కాదు (1 కొరింథీయులకు 15:10).

"దేవుని చిత్తము [*thelēma*]" చరిత్రయందంతటను సంభవించిన బృహత్‌సంఘటనలకు కీలకమైన కేంద్రమై యున్నది. ఏదైన ఒక విషయము దేవుని చిత్తప్రకారము చేయబడినది వాస్తవమైనట్లయితే ఆయనే దానిని జరిగించాడని అర్థము కాదు. ప్రజలు సరియైన పనులు చేయుచు దేవునికి లోబడినప్పుడు, వారు ఆయన చిత్తమును నెరవేర్చుచున్నవారగుదురు (1 యోహాను 3:22). మనము ఆయన చిత్త ప్రకారమే చేయవలెనని ఆయన మనలను

బలవంతము చేయదు; కానీ మనలను మనము ఆయన సేవ నిమిత్తము ఆయన ఆధీనము చేసికొనినప్పుడు, ఆయన మన ద్వారా తన కార్యములను నెరవేర్చుకొనును (రోమీయులకు 15:32; 2 కొరింథీయులకు 8:5; ఫిలిప్పీయులకు 2:13).

వారు పుట్టక మునుపే ప్రసిద్ధిగాంచిన ఇతరులను దేవుడు ఎన్నుకొనిన రీతిగా (న్యాయాధిపతులు 13:5; యెషయా 49:1; యిర్మీయా 1:5; లూకా 1:13–17), పౌలు ఆయన అపొస్తలుడై యుండుటకు ఆయన పుట్టక మునుపే దేవుడు ఆయనను ఎన్నుకొన్నాడు. "తల్లి గర్భమునందు పడినది మొదలుకొని నన్ను ప్రత్యేకపరచి, తన కృప చేత నన్ను పిలిచిన దేవుడు" అని పౌలు రచించాడు (గలతీయులకు 1:15).

ఆయన "దేవుని చిత్తము వలన" అపొస్తలుడై యున్నాడని పౌలు పలుకుచున్న పలుకులకును, ఆయన ఒక ప్రత్యేకమైన సాక్షియై యుండునట్లు యేసే ఆయనను నియమించాడని ఆయన చేయుచున్న ప్రకటనకును (అపొస్తలుల కార్యములు 26:16) మధ్య ఎటువంటి సంఘర్షణ లేదు. యేసు పౌలును నియామకము చేయుట తండ్రి చిత్తప్రకారమే చేయబడిన కార్యమై యున్నది, ఏలయనగా యేసు తన తండ్రి చిత్తము నెరవేర్చుటకే వచ్చాడు (యోహాను 5:30).

**"సహోదరుడైన తిమోతియు" (1:1)**

క్రొత్త నిబంధనలోని ఒక ముఖ్యమైన వ్యక్తిగా, **తిమోతి** పేరు 24 సార్లు పేర్కొనబడినది. తిమోతి శుభములు పంపుచున్నాడని పౌలు మొదటి వచనంలో పేర్కొన్నాడు, గనుక కొలొస్సయులలోని కొందరు తిమోతికి తెలిసినవారై యుందురని ఇది సూచించుచున్నది. పౌలు కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికలోను, ఫిలిప్పీయులకు, కొలొస్సయులకు వ్రాసిన పత్రికలలోను, థెస్సలొనీకయులకు వ్రాసిన రెండు పత్రికలలోను, ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలోను తెలియజేయుచుండిన శుభములలో తిమోతి పేరును కూడ చేర్చాడు. అనగా, పౌలు ఆ యా ఉత్తరములు వ్రాయుచుండినప్పుడు తిమోతి ఆయనతో కూడ ఉన్నాడని దీని ద్వారా స్పష్టమగుచున్నది. పౌలు ఇతర చెరసాల పత్రికలు వ్రాసిన అదే సమయంలో ఎఫెసీయులకు కూడ వ్రాసాడని అనిపించుచున్నప్పటికిని, ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో తిమోతి పేరు పేర్కొనలేదు.

"తిమోతి" (*Timotheos*) అనగా "దేవుని గౌరవించుట" లేక "దేవుని గౌరవించువాడు" అని అర్థము. తిమోతి తండ్రి గ్రీసు దేశస్థుడు, తల్లియైన యునీకే, యూదీయ విశ్వాసురాలు (అపొస్తలుల కార్యములు 16:1). అతని తల్లి, అతని అవ్వయైన లోయితో కలిసి, అతనికి బాల్యములోనే లేఖనములను ఉపదేశించుచు అతని మతపరమైన జీవితమును బహు గొప్పగా ప్రభావితము చేసినది (2 తిమోతి 1:5; 3:15). పౌలు అతనికి యేసు వాక్యమును ఉపదేశించుచు, అతనికి ఉపదేశములోను, జీవిత విధానములోను, మరియు హింసలను తాళుకొనుటలోను మాదిరియై యుండెను (2 తిమోతి 2:2; 3:10, 11, 14). పౌలు అతనిని "నా కుమారుడు" అని సంబోధించుచున్న వాస్తవము (1 తిమోతి 1:18; 2 తిమోతి 1:2; 2:1) అతనికి బాప్తిస్మమిచ్చినది పౌలే అయియుండవచ్చునని అర్థమిచ్చుచున్నది. తిమోతి లుస్త్రకు చెందినవాడు గనుక, పౌల తన మొదటి మిషనెరీ ప్రయాణంలో అచ్చట రాళ్లచేత కొట్టబడినప్పుడు కళ్లారా చూచియుండెను (అపొస్తలుల కార్యములు 14:19; 2 తిమోతి 3:11).

పత్రికలలో తిమోతి పేరు చేర్చబడియున్నంత మాత్రాన పౌలు ఈ పత్రికలను వ్రాయుటలో అతడు ఏ విధముగానైనను తోడ్పడియుండునని చెప్పుటలేదు. తిమోతి పౌలు నుండి నేర్చుకొన్నాడే కానీ, పౌలు తిమోతి నుండి కాదు (2 తిమోతి 2:2). ఆయన ఒక అపొస్తలుడని పౌలు పరోక్షంగా తనను గూర్చి చెప్పుకొనుచున్నను తిమోతిని అలా సంబోధింపకపోవుట చేత, ఆయన తన పదవిలో ప్రత్యేకమైనవాడని పౌలు తనను గూర్చి చెప్పుకొనుచున్నాడు. పౌలు కలిగియుండిన అదే అధికారము తిమోతికి లేదు.

పౌలు ఫిలిప్పీయులకు మరియు ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలలో, ఆయన రచించిన సందేశములో తిమోతి కూడా చేరియున్నాడని చెప్పుటకు తిమోతి పేరు మొదటి వచనము తరువాత పేర్కొనబడలేదు. ఏదిఏమైనా, కొలొస్సయులకు వ్రాయబడిన పత్రిక యొక్క పరిచయ పలుకులలో, పౌలు "మేము" అను బహువచనమును 9వ వచనము వరకు వాడుట ద్వారా తిమోతిని కూడ చేర్చుచున్నాడు. 13వ వచనములోని "మనలను" అను పదము కొలొస్సయులను మరియు పౌలును మరియు తిమోతిని సూచించుచున్నది. 23వ వచనములో పౌలు "నేను" అను పురుషవాచక సర్వనామమును వాడుచున్నాడు. పౌలు తన పత్రికలో "మేము" అని అటుతరువాత వాడినప్పుడు తిమోతిని కూడ చేర్చియుండును (కొలొస్సయులకు 1:28; 4:3); ఏదిఏమైనా, పౌలు తనను మాత్రమే సూచించుకొనుచూ, ఈ పదములను సంపాదకీయము శైలిలో వాడియుండవచ్చును.

"మీ క్షేమ విషయమై నిజముగా చింతించువాడు, అతని వంటివాడెవడును నాయొద్ద లేడు" అని పౌలు ప్రకటించుటలో ఆయన తిమోతి గూర్చి కలిగియున్న ఉన్నతాభిప్రాయము అగుపించుచున్నది (ఫిలిప్పీయులకు 2:20). దీనిని రెండు విధాలుగా అర్ధంచేసికొనవచ్చును. ఒకటి, తోటి క్రైస్తవుల గూర్చి పౌలుతో కూడ సహచరులై యుండినవారిలో మరెవరైనను యథార్థముగా చింతించి యుండకపోవచ్చును, లేదా ఫిలిప్పీయుల గూర్చి తిమోతి చింతించినంత తీవ్రముగా మరెవరునూ చింతించి యుండకపోవచ్చును. పౌలు మనస్సులో రెండవ ఉద్దేశము ఉండియుండవచ్చును.

వారు అంతియొకలో ఉన్నప్పుడు, రెండవ మిషనెరీ ప్రయాణ సందర్భములో, వారు మొదటి మిషనెరీ ప్రయాణంలో సంస్థాపించిన సంఘసమాజములను పునసందర్శించుటకు మార్కును, బర్నబా బంధువును, వారితో కూడ తీసికొనివెళ్లవలెనా వద్దా అను విషయములో పౌలు మరియు బర్నబా మధ్య భేదాభిప్రాయములేర్పడినవి. తత్ఫలితంగా బర్నబా మార్కును కూడ తీసికొని కుప్రకు వెళ్లిపోయాడు, సీలను తీసికొని పౌలు సిరియా గుండా ప్రయాణమై కిలికియ చేరుకొన్నాడు (అపొస్తలుల కార్యములు 15:36-41). పౌలు లుస్త్ర చేరుకొన్నప్పుడు, తనతో కూడ తిమోతిని తీసికొనివెళ్లవలెనని ఆశించాడు. యూదుల అభిమానము సంపాదించుకొనునట్లును (1 కొరింథీయులకు 9:21), తద్వారా వారికి సువార్త ప్రకటించగలుగునట్లును, పౌలు తిమోతికి సున్నతి చేయించాడు (అపొస్తలుల కార్యములు 16:1-3).

రక్షణ పొందుటకు నిమిత్తము సున్నతి చేయబడవలసిన అవసరంలేదు; అది క్రైస్తవులు ఎన్నుకొనుటకు వారికి విడిచిపెట్టబడిన విషయమై యున్నది (1 కొరింథీయులకు 7:18, 19; గలతీయులకు 5:6; 6:15). యెరూషలేములోని అపొస్తలులు మరియు సంఘపెద్దలు, పరిశుద్ధాత్మ చేత పురికొల్పబడినవారై, మోషే ధర్మశాస్త్రమును పాటించుటగాని సున్నతి

చేయించుకొనుటగని అన్యజనులకు అవసరములేదని నిర్ణయించారు. పౌలు అంతియొకయలో ఉన్నప్పుడు ఈ విషయమై ఒక వివాదము తలెత్తినది, వారు యెరూషలేమునకు వచ్చిన తరువాత కూడ ఈ వాదోపవాదము కొనసాగినది (అపొస్తులుల కార్యములు 15:1, 5, 24-29). పౌలు తిమోతికి సున్నతి చేయించినప్పటికిని, తీతుకు కూడ సున్నతి చేయించుటకు ఆయన నిరాకరించాడు (గలతీయులకు 2:3-5). ఈ రెండు సందర్భములలోను పరిస్థితులు భిన్నముగా ఉండినవి. అయితే ఎలాగైనాసరే, తీతుకు సున్నతి చేయించవలెనని సంఘము ప్రయత్నించినది. అలా జరిగితే మాత్రం తీతు స్వాతంత్రమును భంగము చేసినట్లే ఔతుంది మరియు సున్నతి అవసరమే అను భావమును తెలుపుచు, ఇతర క్రైస్తవులకు అది తప్పుడు సంకేతములను పంపుతుంది. అది అవసరము లేకుండినప్పటికిని, సున్నతి చేయబడని అన్యునితో ముడిపెట్టబడిన అపకీర్తి డాగును తుడుపుపెట్టునట్లు పౌలు తిమోతికి సున్నతి చేయించాడు. ఈ విధముగా మాత్రమే ఆయన యూదులకు సార్థకముగా సువార్తను ప్రబోధించ గలిగాడు.

పౌలు రెండవ మిషనెరీ ప్రయాణం చేయుచుండినప్పుడు తిమోతి ఆయనతో కూడ అతి తరుచుగా పయనించుచు, పౌలుయొక్క శేష జీవితములోను ఆయనతో కూడ ఉండెను. తిమోతి చిన్న ఆసియాకు చెందినవాడైనప్పటికిని, పౌలు ఐరోపాలో చేసిన పరిచర్యలో, అనగా ఆయన మాసిదోనియాకు వెళ్లవలెనని పిలువబడిన తరువాత మొదలుపెట్టబడిన పరిచర్యలో, ఆయనతోనే అత్యధిక సమయం గడిపాడు (అపొస్తులుల కార్యములు 16:9, 10). తిమోతి పేరు 2 తిమోతి 1:2లో గాని లేదా హెబ్రీయులకు 13:23లో, గాని చివరిసారిగా పేర్కొనబడి యుండును, అది ఇలా చెప్పుచున్నది, "మన సహోదరుడైన తిమోతికి విడుదల కలిగినదని తెలిసికొనుడి, అతడు శీఘ్రముగా వచ్చిన యెడల, అతనితో కూడ వచ్చి, మిమ్మును చూచెదను." ఆ సమయంలో తిమోతి పౌలతో కూడ ఉండియున్నట్లయితే, హెబ్రీ పత్రికను పౌలే రచించాడని చెప్పుటకు ఇది నిదర్శనముగా నిలుచును. దీని తరువాత, తిమోతి గూర్చి ఏమియు తెలియదు. ఆది క్రైస్తవ సాహిత్యములో ఆయన పేరు పేర్కొనబడలేదు.[6]

పౌలు తిమోతి గూర్చి ప్రస్తావించుచు, **మన** (*ho,* అక్షరాలా ఒకరిని/ఒకదానిని ప్రత్యేకించి చూపించుచున్నట్లు "ఆ" "the") **సహోదరుడు** అని ఇచ్చట మరియు 2 కొరింథీయులకు 1:1లోను; ఫిలేమోను 1లోను; హెబ్రీయులకు 13:23లోను సంబోధించుచున్నాడు. ఆయన ఇదిమితస్థమైన ఉపపదము లేకుండానే మరొక చోట ఇదే విధమైన ప్రస్తాపనలు చేసాడు (1 థెస్సలొనీకయులకు 1:1; 2 థెస్సలొనీకయులకు 1:1). 1 తిమోతి 1:2లోను మరియు 2 తిమోతి 1:2లోను, పౌలు తిమోతిని "పిల్లవాడు" మరియు "కుమారుడు" అని సంబోధించుచున్నాడు, ఈ రెండును గ్రీకు పదము *teknon* ("పిల్ల"/"పిల్లవాడు") నుండి వచ్చినవే. పౌలు తిమోతి యెడల కలిగియుండిన మక్కువ "నా నిజమైన పిల్లవాడు" మరియు "నా ప్రియ కుమారుడు" అను పదములలో ఎక్కువగా ప్రతిబింబింపబడి యున్నది. ఇది మితస్థమైన ఈ ఉపపదము క్వర్తు (రోమీయులకు 16:23), సొస్తెనేసు (1 కొరింథీయులకు 1:1), మరియు అపొల్లో (1 కొరింథీయులకు 16:12) విషయంలో కూడ వాడబడినది.

పౌలు తిమోతిని "తోటి అపొస్తలుడు" అని పిలువలేదు ఏలయనగా పౌలు కలిగియుండిన అపొస్తలత్వ అధికారమును అతడు కలిగియుండలేదు. క్రొత్త నిబంధనలో (*adelphos* నుండి పుట్టిన) "సహోదరుడు" మరియు "సహోదరులు" అను పదములు శారీరక సంబంధమైన

సహోదరుల సందర్భములోను (మత్తయి 4:18; 12:47; అపొస్తలుల కార్యములు 1:14; 12:2; గలతీయులకు 1:19), అదే తెగకు లేక జాతీయతకు చెందినవారి విషయంలోను (అపొస్తలుల కార్యములు 2:29; 3:17, 22; 7:2; 9:17), మరియు ఆధ్యాత్మిక సహోదరుల విషయంలోను – ప్రభువునందు ప్రియ సహోదరులు – వాడబడినది (అపొస్తలుల కార్యములు 9:30; 10:23; 21:20; రోమీయులకు 14:10).

"సహోదరుడు" అను పదము ఒక బిరుదుగా వాడబడలేదు; అదొక సంబంధమును వ్యక్తము చేయు అభివ్యక్తమై యున్నది. క్రీస్తు నందు క్రైస్తవులందరును సమాన సహోదర సంబంధమును కలిగియున్నారని పరిగణింపబడినది (గలతీయులకు 3:26–28); కానీ వారందరికి ఒకే విధమైన బాధ్యతులు, వరములు, లేక అధికారము ఉన్నాయను భావమును ఇది ధ్వనించదు (రోమీయులకు 12:6–8). క్రీస్తును వెంబడించువారు సహోదరులై యున్నారను వాస్తవము ఆధారంగా, నాయకులైనవారు వారిని ఇతర శిష్యుల నుండి వేరుపరచు ప్రత్యేక బిరుదులు పెట్టుకొనకూడదు (మత్తయి 23:8–10).

పౌలు యొక్క పాపములు కడిగివేయబడక మునుపు అననీయ ఆయనను "సౌలా సహోదరుడా" అని సంబోధించాడు (అపొస్తలుల కార్యములు 22:16). దీని మూలమున (మరియు పౌలు యేసును "ప్రభువా" అని పిలిచాడను వాస్తవమునుబట్టియు; అపొస్తలుల కార్యములు 9:5; 22:8; 26:15) ఆయన దమస్కు పట్టణమును సమీపించుచుండిన సమయంలో యేసు ఆయనకు ప్రత్యక్షమగుట వలన క్రొత్త సృష్టిని పొందుకొన్నాడని అభిప్రాయమును కొందరు కలిగియున్నారు. యిలాంటి వ్యాఖ్యానమును ఒక అధ్యాయన బైబిలులో అపొస్తలల కార్యములు 9:5 వచనంలోని సూచనలో ఉంది: వెలుపల పౌలు మార్పునొందిన విషయమును నివేదించుచున్నవి… అననీయ ఆయనను "సౌలా, సహోదరుడా" అని సంబోధించుచున్నాడు (వచనం 17). పౌలు నూతన జన్మమును (యోహాను 3:3–5) అనుభవించిన ఒక విశ్వాసియని అననీయ భావించుచున్నాడు."[7]

లెక్కలేనన్ని సందర్భములలో, పేతురు మరియు పౌలు క్రీస్తును అంగీకరించని యూదులను "సహోదరులు" అని పిలిచారు (అపొస్తలుల కార్యములు 2:29; 3:17; 7:2; 13:15, 26, 38; 22:1; 23:1, 5, 6; 28:17). అననీయ పౌలును ఒక యూదా మత సహోదరునిగా సంబోధించాడు, ఒక క్రైస్తవ సహోదరునిగా కాదు. పౌలు దేవుని బిడ్డయగుటకు యింకా బాప్తిస్మము పొందలేదు, సరికదా పరిశుద్ధాత్మను పొందకొననూ లేదు (అపొస్తలుల కార్యములు 9:17). యేసు పిలుపుకు ప్రతిస్పందిస్తూ ఆయనను "ప్రభువా" అని పిలుచుట చాలలేదు (మత్తయి 7:21; లూకా 6:46). ఆయన పాపములు కడిగివేయబడునట్లు ఆయన యేసు నామమున ఎట్లు ప్రార్థించవలెనో పౌలు అననీయ చేత ఆదేశములివ్వబడినాడు.

పౌలు తిమోతిని "సహోదరుడు" అని సంబోధించాడు ఏలయనగా అతడు పౌలు యొక్క క్రైస్తవ సహోదరుడు మాత్రమే కాదు, కానీ అతడు కొలస్సయిలోను ప్రపంచమందంతటను ఉండిన క్రైస్తవులకు కూడ సహోదరుడై యున్నాడు. ఆయన ఇతర క్రైస్తవులను "సహోదరుడు" అని సంబోధించాడు, వారిలో క్వర్తు, సొస్తెనేసు, మరియు అపొల్లో ఉన్నారు (రోమీయులకు 16:23; 1 కొరింథీయులకు 1:1; 16:12). ఈ సందర్భములలో వాడబడిన "సహోదరుడు" అను పదము శారీరక సంబంధముగా గాని, ఒక బిరుదుగా గాని, లేక సంఘములో ఒక పదవిగా గాని వాడబడలేదు.

## కొలొస్సయిలోని విశ్వాసులైన సహోదరులకు (1:2)

**[2]కొలొస్సయిలో నున్న పరిశుద్ధులకు, అనగా క్రీస్తు నందు విశ్వాసులైన సహోదరులకు: మన తండ్రియైన దేవుని నుండి కృపయు సమాధానమును మీకు కలుగును గాక.**

పౌలు సంఘములకు వ్రాయుచున్నప్పుడు వేరువేరు పదములు వాడుచున్నందుకు బహుశా ప్రాముఖ్యమైన హేతువేదియును చూపింపబడజాలదు. ఆయన థెస్సలొనీకయ, కొరింథు, మరియు గలతీయ పట్టణములలోని సహోదరులను "సంఘములు" అని సంబోధించాడు. రోమీయులకు, ఫిలిప్పీయులకు, కొలొస్సయులకు, మరియు ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలలో, వారిని "పరిశుద్ధులు" అని సంబోధించాడు. "సంఘము" అను పదము సంఘటితము చేయబడిన క్రైస్తవుల సమూహమును సూచించుచున్నది, "పరిశుద్ధులు" అను పదము ఈ సమూహములోని వ్యక్తులకు వర్తించుచున్నది. అవతలి వారికి ఆయన వ్యక్తిగత అనురాగ అనుభూతిని అందజేయుటకు తన పత్రికలలో "పరిశుద్ధులు" అను పదము వాడియుండవచ్చును.

### "కొలొస్సయిలో నున్న పరిశుద్ధులకు, అనగా క్రీస్తు నందు విశ్వాసులైన సహోదరులకు" (1:1)

**పరిశుద్ధులు** (*hagioi*) అను పదము "పరిశుద్ధులైన వారు" అని కూడ అనువదింపబడినది. ఈ పదముతో దగ్గరి సంబంధముగల క్రియాపదమునకు (*hagiazō,* "ప్రతిష్ఠించు") ఒక ప్రత్యేకమైన ఉద్దేశము నిమిత్తము "ప్రత్యేకింపబడిన" అను అర్థమున్నది. క్రైస్తవులకు సంబంధించినంత వరకు, లోకము యొక్క చెడు అభ్యాసముల నుండి వేరుచేయబడి దేవుని ఉద్దేశము కొరకు జీవించుట ప్రత్యేకింపబడినవారు అని అర్థము. పరిశుద్ధులు క్రైస్తవ సమాజములోనే ప్రామాణికము చేయబడిన ప్రత్యేకమైన ప్రజలు కాదు, కానీ దానికి బదులుగా వారందరును యేసును వెంబడించువారై యున్నారు (అపొస్తలుల కార్యములు 26:10; రోమీయులకు 8:27; 12:13; 2 కొరింథీయులకు 13:13; 1 కొరింథీయులకు 16:2; 2 కొరింథీయులకు 1:1; ఎఫెసీయులకు 1:1) – లౌకిక జీవితము నుండి తమ్మును తాము వేరుచేసికొనినవారు (2 కొరింథయులకు 6:17). వారు అంధకారములో నుండి క్రీస్తు రాజ్యములోనికిని దేవుని ఆశ్చర్యకరమైన వెలుగులోనికిని పిలువబడినవారై యున్నారు (అపొస్తలుల కార్యములు 26:18; కొలొస్సయులకు 1:13; 1 పేతురు 2:9). "పరిశుద్ధులు" అను పదము వాడబడినప్పుడు అది వారి పిలుపును సూచించును. వారి పాపరాహిత్య ప్రవర్తనను కాదు కొరింథు సంఘ సభ్యులలో కొందరు ఆధ్యాత్మికముగా అలజడిచెందినవారై, సిద్ధాంతపరంగా కలవరము చెందినవారై, నైతికముగా అవినీతిపరులై యుండినది వాస్తవమైనప్పటికిని పౌలు వారిని "పరిశుద్ధులు" అని ప్రస్తావించాడు (1 కొరింథీయులకు 1:2).

పౌలు రెండు వేరు వేరు గుంపులను, ఒకరిని "పరిశుద్ధులు" అనియు మరొకరిని "విశ్వాసులైన సహోదరులు" అనియు సంబోధించుచుండలేదు. రెండు విధములైన అభివ్యక్తములతో ఒక్క ఉపపదము మాత్రమే (*tois*) వాడబడినది – అనగా వీరిద్దరును రెండు

వేరువేరు గుంపులు కాదు, కానీ ఒకే గుంపు రెండు విభిన్నమైన విధములుగా వర్ణింపబడినదని అర్థము.

రాబర్ట్ జి. బ్రాచర్ మరియు యూజిన్ ఏ. నిడా ఇలా వ్రాయుచున్నారు,

> గ్రీకు గ్రంథ పాఠము యొక్క రూపము "పరిశుద్ధులు" అను పదమును, విశ్వాసులైన అను పదము ఎలా మార్పుచేయబడినట్లుగా ఉన్నదో, అలాగే సహోదరులు అను పదమును సవరించుచు ఒక విశేషణముగా వ్యవహరించుచున్నట్లు అగుపించుచున్నది [RSV], ఏలయనగా "పరిశుద్ధులును విశ్వాసులునైన మా సహోదరులకు" అను పదజాలమంతటితో కూడిన ఒక ఉపపదమున్నది.[8]

యోహాను 3:5కు కూడా ఇదే నియమము వర్తించుచున్నది, అచ్చట "ఆత్మ మూలముగా నీటి మూలముగా" అను పదములలో నున్న విభక్తి ప్రత్యయము "మూలముగాను" "of" (*ex*) అనునది ఒకే జన్మ అని అర్థమిచ్చుచు, రెండు జన్మలు కావని సలహా ఇచ్చుచున్నది. ఒక్క జన్మలోనే "నీళ్లు మరియు ఆత్మ" అను రెండు అంశములున్నవి.

> ఆయన రెండు వెవ్వేరు సంఘటనలను వర్ణించుచున్నట్లుండు విధముగా యోహాను "ఆత్మ"కు ముందు, "మూలముగా" "of" (*ex*) అను విభక్తి ప్రత్యయమును రెండవ మారు వాడుటలేదు (KJV మినహాయించి) ఒక్క "మూలముగా" "of" (*ex*) ఒక్క సందర్భమును వర్ణించుచున్నది. అలాగైతే ఈ ఏకైకత్వము, నిర్ణీతముకాని సంభవనార్థకమైన కర్మార్థక జన్మము అను పదము చేత, అక్షరాలా నీటిమూలముగాను ఆత్మ మూలముగాను "ఒకసారి జన్మించిన" అని అర్థమిచ్చు పదము చేత సంపూర్తిగా నిర్ధారణ చేయబడుచున్నది.
>
> ఈ వాస్తవములను కలిపి పరిగణించినప్పుడు రెండు బాప్తిస్మములు లేక రెండు జన్మముల గూర్చి (స్వాభావిక జన్మము తరువాత), అనగా "నీటి బాప్తిస్మము" మరియు అటు తరువాతి "పరిశుద్ధాత్మ బాప్తిస్మము" లేక నీతిమంతుడుగా తీర్చబడుట మరియు అటు తరువాతి పవిత్రీకరణమను "పరిశుద్ధాత్మ బాప్మిస్మము" అను ఒక పూర్వ "పునర్జన్మము" గూర్చి యోహాను 3:3–5లో ఒక ప్రస్తాపనను కనుగొనవలెనను ఉన్ముఖతకు వ్యతిరేకముగా మనలను హెచ్చరించవలెను.
>
> ఒకడు ఆధ్యాత్మికముగా ఒక్కమారు మాత్రమే జన్మించును, అది కూడ "నీటి మూలముగాను మరియు ఆత్మ మూలముగాను" జన్మించును.[9]

**విశ్వాసులైన** అను మాట యొక్క గ్రీకు పదము *pistoi,* నామవాచకమైన "విశ్వాసము" యొక్క గ్రీకు పదము (*pistis*) మరియు క్రియాపదమైన "నమ్మకముంచుము" యొక్క గ్రీకు పదము (*pisteuō*) అను అదే మూలము నుండి ఉత్పన్నమగుచున్నది. యేసును వెంబడించువారిని వర్ణించుటకు ఈ పదము ఒక విశేషణముగా వాడబడినప్పుడు అది ఎల్లప్పుడు క్రైస్తవులకు సంబంధిచినదై యుండునని అర్థమీయదు. ఏలయనగా ఒక దాసుడు తన యజమానుని యెడల (మత్తయి 24:45; 25:21, 23), పని చేసేవాడు పని ఇచ్చేవాని యెడల (లూకా 12:42; 1 కొరింథీయులకు 4:2), ఒకడు తనకప్పగింపబడిన బాధ్యతల యెడల (లూకా 16:10), క్రైస్తవుడు క్రీస్తు యెడల (అపొస్తలుల కార్యములు 16:15) విశాసియై యుండగలడు. దేవుడు మరియు యేసు ఒకరి యెడల నొకరు విశ్వసనీయమైనవారై యున్నారని వాక్యము సెలవిచ్చుచున్నది (1 కొరింథీయులకు 1:9; 2 థెస్సలోనీకయులకు

3:3), అలాగే దేవుని సేవించు కొందరు ప్రజలు విశ్వసనీయమైనవారై యుండగలరు (కొలొస్సయులకు 1:7; 4:7, 9; 1 తిమోతి 1:12; హెబ్రీయులకు 3:5; 1 పేతురు 5:12; ప్రకటన 2:13). గ్రీకు భాషలో ఈ పదము తమ తల్లిదండ్రుల యెడల నమ్మదగినవారును విధేయులునై యున్న పిల్లలను సూచించుచు తీతు 1:6లో వాడబడినది - ఇది యోగ్యుడైన ఒక సంఘపెద్ద కుటుంబ గుణగణమై యున్నది.

కొలొస్సీ **సహోదరులు** "విశ్వసనీయమైనవారై" యుండిరి. ఆయనకు వారి యందు గల నమ్మకమును కనుపర్చుచు వారిని క్రైస్తవ నడక నిమిత్తము ప్రోత్సాహించునట్లు పౌలు వారిని బహుశా అలా సంబోధించి యుండవచ్చును. వారు యేసు నందు విశ్వాసముంచి ఆయనను శ్రద్ధాళువుతో వెంబడించారు గనుక వారు ఆయన యెడల విశ్వసనీయులై యుండిరనునది దాని అంతరార్థమై యున్నది. వారు సహనముతోను అచంచల బుద్ధితోను, యెడతెరపిలేకుండా యేసును సేవించుచుండిరి.

వారు "సహోదరులు" అయియుండినది, దేవుని పిల్లలుగా వారు కలిగియుండిన ఆధ్యాత్మిక సంబంధముపై ఆధారపడి యుండినది (గలతీయులకు 3:26). వారు పొందిన బాప్తిస్మము ద్వారా వారు క్రీస్తులోనికి ప్రవేశించి ఆయనను ధరించుట ద్వారా అదే కుటుంబములో భాగమయ్యారు (గలతీయులకు 3:27). "పరిశుద్ధులు" మరియు "సహోదరులు" అను పదములు పురుషలింగమునకు సంబంధించినవై యున్నప్పటికిని, సహోదర సహోదరీలందరును ఇందులో చేరియున్నారు; వారందరు క్రీస్తు నందు ఒకటై యున్నారు (గలతీయులకు 3:28), ఆయన ఏక శరీరములోని అవయవములై యున్నారు (1 కొరింథీయులకు 12:13). మనమందరమును ఒకరితో నొకరము సంబంధ బాంధవ్యము కలిగియున్నామని, క్రైస్తవులమైన మనము, గ్రహించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. మనమందరమును ఒకే కుటుంబములోని సభ్యులమై యున్నాము గనుక తద్వారా మనలనందరిని ఏకముగా కలిపియుంచు సమష్టి సంబంధము కలిగియున్నాము.

**క్రీస్తునందుండుట** అనగా, ఒకే ఆధ్యాత్మిక పరధిలో ఉండుట. ఆయన యందుండుట గూర్చిన ఆలోచనను యేసు ప్రవేశపెట్టాడు (యోహాను 6:56; 14:20; 15:1-7). "క్రీస్తునందుండుట" యను ఈ విశాల భావమును పౌలు తన రచనలలో చట్టబద్ధంగా అన్నట్లు చేర్చాడు (రోమీయులకు 8:1; 1 కొరింథీయులకు 15:18; 2 కొరింథీయులకు 5:17; కొలొస్సయులకు 1:4, 28; 2:5).

కొలొస్సయులు "క్రీస్తునందుండిరి" ఏలయనగా వారు "క్రీస్తు యేసు లోనికి" బాప్తిస్మము పొందునట్లు వారి విశ్వాసము వారికి ప్రోత్సాహకము నిచ్చినది (రోమీయులకు 6:3; గలతీయులకు 3:27). బాప్తిస్మము ద్వారా క్రీస్తు యేసు లోనికి ప్రవేశించువారు "ప్రతి ఆధ్యాత్మిక ఆశీర్వాదమును" కలిగియుందురు (ఎఫెసీయులకు 1:3), ఇందులో "మన అపరాధములకు క్షమాపణ" (ఎఫెసీయులకు 1:7), "కృప" (2 తిమోతి 2:1), మరియు "నిత్య జీవము" (1 యోహాను 5:11) కలుపుకొనబడియున్నవి. ఎఫెసీయులకు 2:13 ఇలా చెప్పుచున్నది, "అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తు యేసు నందు క్రీస్తు రక్తము వలన సమీపస్థులై యున్నారు." యేసు క్రీస్తుకు వెలుపల ఉండువారు క్రీస్తు నుండి వేరు చేయబడినవారై యున్నారు; వారి నిరీక్షణలేనివారును దేవుడు లేనివారనై యున్నారు (ఎఫెసీయులకు 2:12).

ఈ పత్రిక కొలొస్సయిలో జీవించుచుండిన క్రైస్తవులకు వ్రాయబడినప్పటికిని, అది ఇతరులు కొరకు కూడ ఉద్దేశింపబడినదై యున్నది (4:16). పౌలు వ్రాసిన పత్రిక అపొస్తలుడైనన పేతురు ఆమోదమును అందుకొన్నవి గనుక ప్రేరేపింపబడి లిఖింపబడిన మిగిలిన లేఖనములన్నిటితో పాటు గౌరవింపదగినవై యున్నవి (2 పేతురు 3:15, 16). వీటిలో సకల యుగములందలి సమస్త క్రైస్తవులకు అవసరమైయున్న ఆదేశములు కలవు. పౌలు రచించినది యేసు ఇచ్చిన ఆజ్ఞలై యున్నవి (1 కొరింథీయులకు 14:37).

**"మన తండ్రియైన దేవుని నుండి కృపయు సమాధానమును మీకు కలుగును గాక" (1:2)**

**"కృపయు సమాధానమును మీకు కలుగును గాక"** అని పౌలు వ్రాసాడు, ఈ మాటలు ఆయన అత్యధికమైన ఇతర పత్రికలలో రచించిన శుభములు తెలియజేయు పలుకుల వంటివే. "కృప" గ్రీకు అభివందనమై యున్నది (సాధారణంగా మతప్రమేయములేని గ్రీకు భాషలో అది హద్దులేని అనంతత్వములో ఉన్నది: *chairein*) మరియు "సమాధానము" యూదీయ అభివందనమై యున్నది. "కృప" (*charis*) అనునది ఒకరు కలిగియున్న లేక ఒకరి చేత వ్యక్తము చేయబడు మనోహరము, ఆకర్షణీయము, మరియు ప్రీతియై యున్నది మరియు అది ప్రదానము చేయబడని వారు దానిని పొందుకొందురు. "కృప" అను పదము లేఖనములలో ఐదు విధములుగా వాడబడినది:

1. కృపాబాహుళ్యము లేక మనోహరము (లూకా 4:22; కొలొస్సయులకు 4:6).
2. అంగీకారము లేక ప్రీతి (లూకా 1:29, 30; అపొస్తలుల కార్యములు 2:47).
3. వరములు (2 కొరింథీయులకు 4:15; 8:4).
4. ధన్యవాదములు మరియు కృతజ్ఞత (లూకా 17:9; 1 కొరింథీయులకు 15:57; కొలొస్సయులకు 3:16; 2 తిమోతి 1:3).
5. అనర్హమైన మరియు అయోగ్యమునైన అనుగ్రహము కానీ ఉచితముగా ఇవ్వబడినది (రోమీయులకు 3:24; ఎఫెసీయులకు 2:8).

*Charis* అను పదము మత్తయి లేక మార్కు సువార్తలలో అగుపించకపోగా, లూకా సువార్తలో 8 సార్లు, యోహాను సువార్తలో 4 సార్లు, మరియు పౌలు రచించిన పత్రికలలో వందసార్లు కనబడును.

*Charis* అను పదమును సెప్టువజింట్ (LXX) *chen* అను హెబ్రీ పదమునకు, పైఅధికారి అనుగ్రహించు ఆశీర్వాదములను అనుభూతి చెందుటను అభివ్యక్తముచేయు పదమునకు, ఒక అనువాదముగా ఉపయోగించుకొనుచున్నది. మానవుల యెడల చూపింపబడు దేవుని కృపాసహితమైన అనుగ్రహము మరియు దయకు (రోమీయులకు 15:15) లేదా ఆయన పాపుల యెడల చూపించు పొందుటకు అర్హతలేని అనుగ్రహమును (ఎఫెసీయులకు 2:8) సూచించుటకు అది వాడబడవచ్చును. దేవునికిని మానవునికిని మధ్య నున్న వెలితిని పూర్తిచేయు వారధి కృప చేతనే కట్టబడవచ్చును.

ఆయన సిలువ మీద చిందించిన రక్తము ద్వారా (ఎఫెసీయులకు 1:7) యేసు తన కృపను అందరి యెడల విస్తరింపజేసాడు (రోమీయలకు 5:15). ఈ కృపను విశ్వాసము (రోమీయులకు

5:2), దేవుని చిత్తమునకు ప్రతిస్పందించు విశ్వాసము ద్వారా (యాకోబు 2:24) పొందుకొనుటకు అది అందుబాటులో ఉన్నది. దేవుని కృపాబాహుళ్యమునుబట్టియే రక్షణ అనుగ్రహింపబడును (ఎఫెసీయులకు 2:8, 9) గనుక అది మానవుని యోగ్యతనుబట్టి నెరవేర్చబడజాలదు. యేసు తన ప్రజల కొరకు రక్షణను సంపాదించినప్పటికిని (మత్తయి 1:21), ఆ రక్షణ ఆయన యెడల అగుపర్చదు విధేయత ద్వారా మాత్రమే పొందుకొనదగును (హెబ్రీయులకు 5:9). ఆయన తనను తాను ఇతరులకు అప్పగించుకొని వారి చేతిలో మరణించాడు; రక్షణ సంభవమగునట్లు ఆయన దీనిలో ఏ కార్యమును చేయలేదు. అదే విధముగా, ఆయన మరణము లోనికి బాప్తిస్మము పొందుటకును (రోమీయులకు 6:3) తద్వారా పాపక్షమాపణ పొందుకొనుటకును (అపొస్తలుల కార్యములు 2:38) మరొకరి హస్తములకు అప్పగించుకొనుట అవసరమై యున్నది. ఒక పాపి క్రీస్తునందు బాప్తిస్మము పొందుకొనినప్పుడు, క్రీస్తునందలి కృప (2 తిమోతి 2:1) కార్యసార్థకమౌతుంది. మానవుని యోగ్యత గల నీతి క్రియలు మూలమునగాక, వినయముతో ఒకరి ఆధీనము చేసికొనుట ద్వారా, పునర్జన్మ సంబంధమైన స్నానము పొందుకొనబడుతుంది (తీతు 3:5–7). ఈ విధంగా రక్షణ యేసు మరణము మరియు జీవితము ద్వారా సమకూర్చబడింది (రోమీయులకు 5:9, 10).

కొలొస్సయులకు తెలియజేసిన తన శుభములలో, రక్షణను కలుగజేయు పొందుటకు అర్హతలేని అనుగ్రహము గూర్చి పౌలు ప్రస్తావించలేదు. వారు అదివరకే రక్షణ పొందుకొని యుండిరి గనుక, వారి శారీరక మరియు ఆధ్యాత్మిక సంక్షేమము కొరకు సమకూర్చువాడు, వారి కృపాసహితమైన సృష్టికర్త నుండి అనుదిన అనుగ్రహములు వారు పొందుకొనుచుండవలెనని ఆయన ఆశించాడు. క్రైస్తవత్వము రక్షణ కొరకు అవసరమై యున్న కృపను పొందుకొనుటను అవరించి యుండుట మాత్రమే కాదు, కానీ నిరంతరము కొనసాగుచు ఆత్మకు ఆరోగ్యకరమైన సంతృప్తిని కలుగజేయుచుండు సమృద్ధియైన జీవమును (యోహాను 10:10) కూడా కలుపుకొని యుండును. వారు దేవుని నుండి పొందుకొనుచుండువలెనని పౌలు ఆశించిన కృప ఇదియే.

**దేవుని నుండి సమాధానమును** అని కూడ పౌలు పేర్కొన్నాడు. “సమాధానమునిచ్చు” హెబ్రీ పదము షాలోమ్ (*shalom*) నకు దేవుడు అనుగ్రహించుచుండు ఆశీర్వాదముల ద్వారా అనుభవింపబడు ఆరోగ్యవంతమైన పరిస్థితి యని అర్థము. సమాధానమునకు సమానార్థమునిచ్చు గ్రీకు పదము *eirēnē* సమాధానములో సామరస్యము, కలతలెరుగని సంక్షేమము, కలవరములేని హృదయము, మరియు కలహము లేక ఆంతరంగమందలి పోరాటములు లేని ఆధ్యాత్మిక విశ్రాంతి కలుపుకొనబడి యున్నవి. ఆయనను వెంబడించువారికి యేసు సమాధానమును సమకూర్చును. ఇది లోకమిచ్చునటువంటి సమాధానము కాదు (యోహాను 14:27), సరికదా శ్రమలు లేని సమాధానము అంతకన్నా కాదు (యోహాను 16:33).

అదివరకే యేసు క్రీస్తు ద్వారా ఆయనతో సమాధానపడుటనుబట్టి దేవునితో సమాధానము కలిగియుండిన కొలొస్సయులకు ఈ పత్రిక వ్రాయబడినది. ఈ సమాధానము గూర్చి కొలొస్సయులకు 1:19–22లో చర్చింపబడినది, కానీ ఈ విషయాన్ని ఇప్పుడే చర్చించాలనునది పౌలు ఉద్దేశము కాదు. విశేషంగా దేవునితో సమాధానపడిన తరువాతి సమాధానము – అనగా, సంకటములతో సతమతమౌతున్న లోకములో సమాధానకరము

మరియు ప్రశాంతమైన హృదయము - ఆయన సహోదరులలో కొనసాగుచుండవలెనని ఆయన ఆకాంక్షించుచుండెను.

క్రైస్తవులమైన మనము, "మనుష్యులందరును నెమ్మదిగాను సుఖముగాను బ్రదుకు నిమిత్తము" (1 తిమోతి 2:2) ప్రార్థించుచు, మన చింతలన్నిటిని దేవుని యెదుట ఉంచవలసి యున్నది (1 పేతురు 5:7). తత్ఫలితంగా, "సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము, మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును" (ఫిలిప్పీయులకు 4:6, 7). దేవుని సమాధానము కలిగియుండునట్లు, మన ఆలోచనా ధోరణి మరియు చర్యల తీరు దేవుని ఆకాంక్ష మేరకు అనుగుణ్యముగా ఉండవలెను (ఫిలిప్పీయులకు 4:8, 9). దేవుడు, నిజమైన ఒకే మూలాధారమైనవాడు, అనుగ్రహించు కృప మరియు సమాధానము కొలొస్సయుల మీద కుమ్మరింపబడవలెనని పౌలు ఆశించాడు.

ఆయన రచించిన శుభవచనముల ముగింపులో **మన తండ్రియైన దేవుని నుండి** అని కూడ పౌలు చేర్చాడు. పౌలు వ్రాసిన పత్రికలలోని పరిచయములలో "మరియు యేసు క్రీస్తు" అనియు చేర్చబడకుండా తండ్రియైన దేవుడు అని పేర్కొనబడుట రెండవ వచనము మాత్రమే ఒక సందర్భమైయున్నది. "దేవుడు" అను మాట దైవత్వమును సూచించుచున్నది. తండ్రిని సూచించుటయేగాక, యేసును (యోహాను 1:1) మరియు పరిశుద్ధాత్మను (అపొస్తలుల కార్యములు 5:3, 4). ప్రస్తావింపబడినప్పుడు కూడ "దేవుడు" అను మాట వాడబడుచున్నది. ఇక్కడ, క్రొత్త నిబంధనలోని అనేక సందర్భములలో వలెనే, యేసు లేక పరిశుద్ధాత్మకు బదులుగా, తండ్రిని సూచిస్తూ "దేవుడు" అను మాట వాడబడినది. దేవుణ్ణి, ఆరంభము మరియు ఆలోచనా సహితమైన శ్రద్ధ దృష్ట్యా, క్రైస్తవులు "మన తండ్రి" అని పిలువవచ్చును. పుట్టిన బిడ్డ వాని ఉనికి మరియు చింత గూర్చి వారి తండ్రికి ఎలా చెందియుండునో, అలాగే సకల జనులు వారి ఉనికి మరియు అవసరముల సమకూర్పు, శారీరక మరియు అధ్యాత్మిక అవసరముల సమకూర్పు విషయంలో దేవునికి చెందియున్నాయి. ఒక ప్రత్యేకమైన భావములో, క్రైస్తవులు ఆయనను మన తండ్రి అని సూచింపవచ్చును. "మన తండ్రి" అను పదజాలమును పౌలు అప్పుడప్పుడు సందర్భయుక్తముగా, ఎక్కువగా ఆయన రచించిన శుభవచనములలో, ఉపయోగించాడు. ఆయన శిష్యులు దేవుణ్ణి "మా తండ్రీ" అని సంబోధింపవలెనని యేసు వారికి ఆదేశించాడు. తరుచుగా, దేవుణ్ణి "మీ తండ్రి" అని క్రీస్తు ప్రస్తావించాడు (ఉదా॥ మత్తయి 5:16, 45).

## అదనపు అధ్యయనము నిమిత్తము

### "క్రీస్తు నందు"

"క్రీస్తు నందుండుట" గూర్చిన ప్రాముఖ్యమైన విశాల భావము అత్యధికంగా పౌలు చేత వ్యక్తము చేయబడినది. (పౌలు పత్రికలకు వెలుపల ఈ పదజాలము యోహాను 15:2-6; 1 పేతురు 3:15, 16; 5:14; 1 యోహాను 1:5; 2:5, 6, 27, 28; 3:6; 5:11; ప్రకటన 14:13లో అగుపించును.) కొలొస్సయులకు 1వ మరియు 2వ అధ్యాయములలో, పౌలు "క్రీస్తు నందు" లేక "ఆయన యందు" అను మాటలు యేసు గుణగణములను మరియు క్రైస్తవులు ఆయనతో కలిగియున్న సంబంధమును వర్ణించుటకు ఉపయోగించాడు.

- క్రీస్తు నందు ఆధ్యాత్మిక సంబంధము కలిగియున్నవారు (1:2, 4, 28).
- అదుకొను ఆయన శక్తి (1:17).
- సకల సృష్టిజాలము యొక్క అవసరములను సమకూర్చుటలో గల ఆయన సంపూర్ణత (1:19).
- క్రైస్తవులు నడుచుకొనుచు బలముగా కట్టబడవలసిన ఆధ్యాత్మిక పరిధి (2:6, 7).
- ఆయన యొక్క సంపూర్ణ దైవత్వము (2:9).
- క్రైస్తవులను ఆయన సంపూర్ణులనుగా చేయుట (2:10).
- బాప్తిస్మములో ఆయన సమకూర్చు ఆధ్యాత్మిక సున్నతి (2:11).

ఆయన యొక్క ఇతర రచనలలో, వారు ఆయనతో కలిగియుండిన సంబంధమునుట్టి యేసు ఆధ్యాత్మిక అనుచరులై యుండినవారిని వర్ణించుటకు పౌలు "క్రీస్తు నందు" మరియు "ఆయన యందు" అను పదజాలమును ఉపయోగించాడు. వీరు "క్రీస్తునందుండి" లేక "ప్రభువునందుండి" నానావిధ సంఘములకు సంబంధించిన సభ్యులు లేక క్రైస్తవులై యుండిరి.[10]

ప్రతి ఆధ్యాత్మిక ఆశీర్వాదము "క్రీస్తునందు" ఉన్నది (ఎఫెసీయులకు 1:3). అవి ఈ క్రింది విధముగా నున్నవి:

1. విమోచనము (రోమీయులకు 3:24; ఎఫెసీయులకు 1:7)
2. క్షమాపణ (ఎఫెసీయులకు 1:7; కొలొస్సయులకు 1:14)
3. నిత్య జీవము (రోమీయులకు 6:23; 2 తిమోతి 1:1; 1 యోహాను 5:11)
4. పరిశుద్ధపరచబడుట (1 కొరింథీయులకు 1:2)
5. కృప (1 కొరింథీయులకు 1:4; 2 తిమోతి 1:9; 2:1)
6. నూతన సృష్టియై యుండుట (2 కొరింథీయులకు 5:17)
7. సమాధానము (2 కొరింథీయులకు 5:19)
8. నీతిమంతులుగా తీర్చబడుట (2 కొరింథీయులకు 5:21)
9. దేవునికి సమీపస్థులగుట (ఎఫెసీయులకు 2:13)
10. రక్షణ (2 తిమోతి 2:10)

మనము "క్రీస్తునందు" ఎలా ఉండగలము? "క్రీస్తునందు" ఉన్న వాడు ఆయన అనుగ్రహించు సమస్త ఆధ్యాత్మిక ఆశీర్వాదములను అనుభవించును. ఇది తథ్యము గనుక, తలెత్తుచున్న రెండు ప్రాముఖ్యమైన ప్రశ్నలకు సమాధానం ఇవ్వబడవలెను. మొదటిది, "ఒకడు క్రీస్తు లోనికి ఎలా ప్రవేశించును?" దీనికి పౌలు ఇలా జవాబు చెప్పుచున్నాడు – "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?" (రోమీయులకు 6:3); "క్రీస్తు లోనికి బాప్తిస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీయులకు 3:27). బాప్తిస్మము పొందినవారు మొదట సువార్త విని (యోహాను 6:45), విశ్వసించి (మార్కు 16:15, 16), పశ్చాత్తాపపడి (అపొస్తలుల కార్యములు 2:38), యేసు ప్రభువని ఒప్పుకొనవలెను (అపొస్తలుల కార్యములు 8:37; రోమీయులకు 10:9, 10). రెండవ ప్రశ్న, "వాడు యింకను

క్రీస్తునందున్నాడని బాప్తిస్మముపొందినవానికి ఎలా తెలియును?" యోహాను రచనలు ఇందుకు సరైన సమాధానమును సమకూర్చును: "ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను ... మనమాయనయందున్నామని దీనివలన తెలిసికొనుచున్నాము" (1యోహాను 2:5); "ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయన యందు నిలిచియుండును, ఆయన వానియందు నిలిచియుండును" (1యోహాను 3:24).

## అన్వయము

**అపొస్తలులు, యేసు ఏర్పరచుకొనిన వార్తాహరులు (1:1)**

ఆయన యేసు క్రీస్తు యొక్క అపొస్తలుడని వారికి హామీ ఇచ్చుచు పౌలు కొలొస్సయులకు తన పత్రికను వ్రాయుట ప్రారంభించాడు. యేసు కొందరిని అపొస్తలులుగా నియమించాడు (ఎఫెసీయులకు 4:13), అయితే అందరూ అపొస్తలులు కారు (1కొరింథీయులకు 12:28, 29). వీరు సంఘములో ఒక ప్రత్యేక స్థానమును కలిగియున్నారు.

(1) *అపొస్తలులు సత్యమునకు సంగ్రహస్థానములై యుండిరి.* అపొస్తలులు ఆది సంఘములో ముఖ్యమైనవారు మాత్రమే కాదు, యేసు వారికిచ్చిన ప్రత్యేక ఉపదేశములు మరియు అధికారమునుబట్టి వారు మనకు కూడా ప్రాముఖ్యమైనవారై యున్నారు. ఆయన వారికి బోధించుచు, శిక్షణనిచ్చుచు, వారు వెళ్లి ప్రబోధింపవలెనని పంపుట ద్వారా ఆయన అపొస్తలులను ఆయత్తం చేసాడు (మార్కు 3:14).

(2) *అపొస్తలులు పునాదియై యున్నారు గనుక సంఘము వారిపై కట్టుచుండవలెను* (ఎఫెసీయులకు 2:20). వారి ఉపదేశములు పరిశుద్ధాత్మ చేత బోధింపబడినవి (ఎఫెసీయులకు 3:5). ఎవరైనా మరొకరు మరొక సందేశమును బోధించినట్లయితే, పరలోక శాపము వానిపై నిలుచును (గలతీయులకు 1:8, 9).

(3) *అపొస్తలుల బోధలు నేడు మనకు ఉపయోగకరమైనవై యున్నవి.* అపొస్తలులు ఏ యే కార్యములు చేయవలెనో/ చేయుదురో ఆయన వారికిచ్చిన మహా ఆదేశములో యేసు వారికి వివరించి చెప్పాడు (మత్తయి 28:19, 20):

- సమస్త జనులను శిష్యులనుగా చేయవలెను.
- ఆయన వారికి ఆజ్ఞాపించిన సంగతులన్నిటిని ప్రజలు గైకొనునట్లు వారికి బోధింపవలెను.
- ఆయన బోధలు మరియు ఆజ్ఞలు సమస్త జనులకును క్రైస్తవ యుగసమాప్తి వరకు వర్తించునవై యున్నవి.

వారికి బయలుపర్చబడిన సత్యములు వారి మరణము తరువాత సహితము ప్రజలు తెలిసికొనునట్లు, వారు పొందుకొనిన సందేశమును కాపాడు నిమిత్తము రచయితలైన అపొస్తలులందరును పై విధముగా ప్రవర్తించారు (2 పేతురు 1:15; 3:1, 2). వారి రచనలు "ప్రభువు యొక్క ఆజ్ఞలు"గా అంగీకరింపబడవలెను (1 కొరింథీయులకు 14:37). క్రైస్తవులమైన మనము అపొస్తలులు వేసిన క్రీస్తు పునాది మీద ఎలా కట్టుచున్నామో చూచుకొనుటకు కడు జాగ్రత్తపరులమై యుండవలెను (1 కొరింథీయులకు 3:10).

అపొస్తలులకు సమస్త సత్యము బయలుపర్చబడినది. గనుక వారు ఈ సత్యమును సమస్త జనులకు ప్రబోధింపవలసినవారై యుండిరి. నేటి సంఘము యొక్క బోధలు అపొస్తలుల బోధల ప్రకారమైనవై యుండవలెను. అపొస్తలులు మరియు ప్రవక్తలు క్రొత్త నిబంధన ప్రకారము వేయబడిన పునాదిలో భాగమై యున్నారు (ఎఫెసీయులకు 2:20) క్రైస్తవులందరును ఈ పునాది మీద కట్టుచుండవలెను.

**తిమోతి వంటి ఉపదేశకుడు (1:1)**

పౌలు మరియు అపొల్లో జతపనివారై యుండినట్లుగా (1 కొరింథీయులకు 3:3, 4), తిమోతి ఒక క్రైస్తవ సహోదరుడును క్రీస్తు కొరకు జతపనివాడునై యుండెను గనుక క్రైస్తవులందరు సహితము జతపనివారై యుండవలెను. ఒక అపొస్తలుడు కలిగియుండిన అధికారము లేక అద్భుతములుచేయు వరములు తిమోతికి లేవు. ఆయన కొలొస్సయులకు వ్రాసిన పత్రికలోని శుభవచనములలో తిమోతిని కలుపుకొనుట ద్వారా అతడు ఒక జతపనివాడని తిమోతి గూర్చి పౌలు తన ఆమోదమును తెలియజేసాడు. నేటి ఉపాధ్యాయులు తిమోతివలెనే అదే వర్గమునకు చెందినవారై యున్నారు, ఏలయనగా వారు ఉపదేశములను ప్రేరేపింపబడిన క్రొత్త నిబంధనను రచించిన రచయితల నుండి నేర్చుకొనవలసినవారై యున్నారు.

(1) *తిమోతి వలె, మనము అపొస్తలుల నుండి ఉపదేశమును పొందుకొందుము.* పౌలు తన బోధనలను పరిశుద్ధాత్మ ద్వారా, యేసు నుండి పొందుకొన్నాడు (గలతీయులకు 1:11, 12; ఎఫెసీయులకు 3:5). అతడు ఉపదేశింపవలసి యుండిన సందేశమును తిమోతి పౌలు వలన నేర్చుకొన్నాడు (2 తిమోతి 2:2). మనము కూడ, యేసు, క్రొత్త నిబంధనకును క్రొత్త నిబంధన గ్రంథములోని ఆదేశమునకును మధ్యవర్తియైన యేసు ఉపదేశములను నేర్చుకొనునట్లు అపొస్తలులు మరియు క్రొత్త నిబంధనను రచించిన ఇతర రచయితల వైపు చూడవలసి యున్నది (హెబ్రీయులకు 2:10; 12:1, 2, 24). ఆయన మన కొరకు క్రైస్తవ యుగములో దేవుని ప్రత్యక్షత సాధనమై యున్నాడు (హెబ్రీయులకు 1:1, 2).

(2) *తిమోతి వలెనే, మనము ఇతరులకు ఉపదేశించు ఉపదేశముల గూర్చి తగు జాగ్రత్త వహింపవలసినవారమై యున్నాము.* వారు ఉపదేశించిన విషయముల గూర్చి యేసు మరియు అపొస్తలులు తీసికొనిన తగు జాగ్రత్తలనే పౌలు జతపనివారు సహితము తీసికొనవలసి యుండినది. కొందరు "సత్యమునకు భిన్నమైన బోధలు" బోధించకుండునట్లు అతడు వారికి ఆదేశించగలుగుటకు ఆయన అతనిని ఎఫెస్సులో విడిచిపెట్టాడని పౌలు తిమోతికి తెలియ జెప్పాడు (1 తిమోతి 1:3, 4). "నా సహోదరులారా, బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదుమని తెలిసికొని, మీలో అనేకులు బోధకులు కాకుండుడి" అని యాకోబు రచించాడు (యాకోబు 3:1). తీర్పు దినాన, కొందరు ఆయన నామములో ప్రవచించుచుండినప్పటికిని వారు ఆయన యొద్ద నుండి వెళ్లిపోవలసినదేనని యేసు వారితో చెప్పెను (మత్తయి 7:22, 23).

ఆయనకు తండ్రి వలన బోధింపబడిన విషయములు మాత్రమే ఆయన ఇతరులకు ఉపదేశించునట్లు యేసు తగు జాగ్రత్త వహించాడు (యోహాను 7:16; 8:26; 14:10, 24). ఆయన తన సొంత చొరవతో కార్యములు చేయలేదు నోరు తెరచి మాటలాడలేదు; ఆయనకు తండ్రి అనుగ్రహించిన మాటలను మాత్రమే ఆయన పలికాడు. ఆయన యేసు

నుండి పొందుకొనిన సందేశమును మాత్రమే బోధించుటకు, పరిశుద్ధాత్మ కూడ, తగు జాగ్రత్త వహించాడు. "ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును" అని యేసు ఆయన గూర్చి తెలియజెప్పాడు (యోహాను 16:13).

ఇదే విధముగా అపొస్తలులు సహితము వారికి అనుగ్రహింపబడిన సత్యమును మాత్రమే ఇతరులకు తెలియజేయుటలో తగు శ్రద్ధ వహించారు. "అయితే కుయుక్తిగా నడుచుకొనకయు, దేవుని వాక్యమును వంచనగా బోధింపకయు, సత్యమును ప్రత్యక్షపరచుటవలన ప్రతి మనుష్యుని మనసాక్షి యెదుట మమ్మును మేమే దేవుని సముఖమందు మెప్పించుకొనుచు, అవమానకరమైన రహస్యకార్యములను విసర్జించి యున్నాము" అని పౌలు వ్రాయుచున్నాడు (2కొరింథీయులకు 4:2).

యేసు అపొస్తలులకు అనుగ్రహించిన సందేశము సరిగ్గా మనకు బయలుపర్చబడవలెనని తండ్రియైన దేవుడు ఆశించిన అదే సందేశమై యున్నది. అపొస్తలులు ద్వారా ఎంతో జాగ్రత్తగా మనకు బయలుపర్చబడిన సందేశమును ఇప్పుడు మనము కలిగియున్నాము గనుక, వారు మనకు లేఖనముల ద్వారా అందించిన సందేశమును మనము మార్చకుండునట్లు అదే శ్రద్ధను వహింపవలసి యున్నది. లేఖనములను వ్యతిరేకించువారు వారి సొంత నాశనమునకు వారే బాధ్యులై యున్నారు (2పేతురు 3:15, 16).

### విశ్వాసులైన సహోదరులు (1:2)

కొలొస్సయులు ప్రభువు పట్ల విశ్వాసులై యున్నారని పౌలు పరిగణించాడు (1:2). అబద్ధ బోధల గూర్చి ఆయన వారిని హెచ్చరించుటకై ఈ ఉత్తరమును వ్రాసాడు (2:8–23). వారు ఉపదేశించు విషయములలో ఉపదేశకులు మాత్రమే కాదు, కానీ వారు ఉపదేశకుల నుండి వినుచు, అంగీకరించి విశ్వసించుచున్న ప్రతి విషయము గూర్చి క్రైస్తవులందరును జాగ్రత్తపరులై యుండవలెను.

వంచనతో కూడిన ఉపదేశములు మనము విశ్వాసఘాతకులమగునట్లు చేయును. వాటిని నమ్మువారికి హాని కలిగించగలమోసకరమైన అబద్ధములకు సంబంధించిన విషయములను, పౌలు 2 థెస్సలొనీయులకు 2:10–12లో రచించాడు, అసత్య బోధలు వాటి చేత వంచింపబడని క్రైస్తవులకు హాని కలుగజేయవు. వారు పెడదారి పట్టింపబడకుండునట్లు, క్రైస్తవులు సత్యమును ప్రేమింపవలెను (2 థెస్సలొనీకయులకు 2:9, 10), ఇది యేసు బోధలయందు నిలుకడగా కొనసాగుట ద్వారా నేర్చుకొనబడగలదు (యోహాను 8:31, 32). సత్యము యేసునందే స్పష్టముగా అగుపించును (యోహాను 1:14, 17; ఎఫెసీయులకు 4:20, 21).

"నాశనకరమగు భిన్నాభిప్రాయములను" బోధించు అబద్ధ బోధకుల గూర్చి పేతురు హెచ్చరించాడు (2 పేతురు 2:1). ఎఫెస్సీ సంఘ పెద్దలకు ఆదేశములిచ్చుచు, భిన్నమైన ఉపదేశములు ప్రకటించువారు వారిలో నుండి లేతురని పౌలు వారితో చెప్పాడు (అపొస్తలుల కార్యములు 20:29–31). వారు తప్పు దోవ పట్టింపబడకుండునట్లు క్రైస్తవులు సమస్త ఉపదేశములను పరీక్షించి తెలిసికొనవలసి యున్నది (1 యోహాను 4:1).

ఇశ్రాయేలు రాజైన యరొబాముకు ఒక సందేశమునందించుటకు యూదా దేశమునకు

చెందియుండి దేవుని చేత పంపబడిన ఒక యౌవన ప్రవక్త గూర్చిన సంఘటన పాత నిబంధనలో గల విచారకరమైన సంఘటనలలో ఒకటై యుండినది (1 రాజులు 13:1–25). దేవుని సందేశమును అందించిన చోట అతడు తినకయు త్రాగకయు అతడు వెళ్లినమార్గమునగాక వేరొక మార్గమున తిరిగి వెళ్లవలెనని దేవుని చేత బోధింపబడెను.

అతనికి అప్పగింపబడిన బాధ్యత చొప్పున అతడు యరొబాముకు సందేశమునందించాడు, ఆ మీదట అతడు సేదదీర్చుకొని మరలా బలముపొందుకొని ఆ తరువాత తగు బహుమానము ఇవ్వబడునంత వరకు అచ్చటనే యుండవలెనని యరొబాము అతనిని అడిగాడు. అందుకతడు అలా చేయకూడదని దేవుని చేత ఆజ్ఞాపింపబడినాడని ప్రత్యుత్తరమిచ్చాడు.

ఈ సందేశము గూర్చి ఒక వృద్ధుడు విన్నాడు గనుక అతడు లేచి యౌవన ప్రవక్త యొద్దకు వెళ్లి అతనితో, “నేనును నీవంటి ప్రవక్తనే, మరియు దేవదూత యొకడు, ‘యెహోవా చేత సెలవు పొంది అన్నపానములు పుచ్చుకొనుటకై, అతని నీ యింటికి తోడుకొని రమ్మని నాతో చెప్పెనని’ అతనితో చెప్పాడు.” కానీ ఆ వృద్ధుడు ఈ యౌవ్వన ప్రవక్తతో అబద్ధం చెప్పాడు (1 రాజులు 13:18).

ఈ యౌవ్వన ప్రవక్త ఒక అబద్ధమును నమ్మినందు వలన దాని ఫలితం విషాదాంతమైనదయ్యింది. ఆతడు ఇంటికి తిరుగు ప్రయాణమై వచ్చుచుండగా, మార్గమధ్యలో ఒక సింహము అతనిని చంపివేసింది. అది దేవదూత తెలియజెప్పిన సందేశమని తెలియజెప్పబడినప్పటికిని, అతడు దేవుని చేత అతనికి బయలుపర్చబడిన సందేశమును మాత్రమే నమ్మవలసి యుండెను, మరొకరి మాట కాదు.

ప్రతి క్రైస్తవుడు యేసు క్రీస్తు క్రొత్త నిబంధనలో బయలుపర్చిన విషయములను మాత్రమే నమ్మి వాటిని అనుసరించునట్లు బహు జాగ్రత్తపరుడై యుండవలెను క్రొత్త నిబంధన బోధనలకు ప్రవృత్తిలోను భావాల్లోను వ్యత్యస్తంగా ప్రవర్తించుటగాని జీవించుట గాని రక్షింపబడుటకు బదులుగా ఖండనకు గురిచేయును. ప్రేరేపింపబడి క్రొత్త నిబంధనను లిఖించిన వారి ద్వారా యేసు నేర్పిన బోధలకు క్రైస్తవులు లోబడవలెను. క్రైస్తవులందరును ఆది సంఘము, “అపొస్తలుల బోధయందును … ఎడతెగక యుండి” ప్రదర్శించిన నమూనాను అనుసరింపవలెను (అపొస్తలుల కార్యములు 2:42).

---

సూచనలు

[1]H. C. G. Moule, *The Epistles to the Colossians and to Philemon,* The Cambridge Bible for Schools and Colleges (Cambridge: University Press, 1893; reprint, 1902), 63. [2]E. E. Ellis, “Paul,” in *New Bible Dictionary,* 2d ed., ed. J. D. Douglas, rev. N. Hillyer (Wheaton, Ill.: Tyndale House Publishing, 1982), 891. [3]Thomas W. Martin, “Nicopolis,” in *The Anchor Bible Dictionary,* ed. David Noel Freeman (New York: Doubleday, 1992), 4:1108. [4]D. Edmond Hiebert, “Paul,” in *The New International Dictionary of the Bible,* ed. Merril C. Tenny, rev. J. D. Douglas (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1987), 760. [5]Herbert M. Carson, *The Epistles to Paul to the Colossians and Philemon: An Introduction and Commentary,* The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1960), 26. [6]Donald Guthrie, “Timothy,” in *New Bible Dictionary,* 2d ed., ed. J. D. Douglas, rev. N. Hillyer (Wheaton, Ill.: Tyndale House Publishing, 1982), 1201. [7]Donald Stamps, ed., *The Full Life Study Bible* (Grand Rapids, Mich.: Zondervan Publishing Co., 1992), 1677. [8]Robert

G. Bratcher and Eugene A. Nida, *A Translators Handbook on Paul's Letters to the Colossians and to Philemon,* Helps for Translators (New York: United Bible Societies, 1977), 4. [9]Frederick Dale Bruner, *Theology of the Holy Spirit: The Pentecostal Experience and the New Testament Witness* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1970; reprint, 1986), 257-58. [10]రోమీయులకు 12:5; 16:3, 7, 9, 10; 1 కొరింథీయులకు 3:1; 4:10; 2 కొరింథీయులకు 1:21; గలతీయులకు 1:22; 3:28; ఎఫెసీయులకు 1:1, 3, 4; ఫిలిప్పీయులకు 4:1, 2, 21; 1 థెస్సలొనీకయులకు 2:14; 3:8.